**ఖరీఫ్ పంటల కోత సమయములో  పసుపు మరియు కంది  అంచనా ధరలు 2017-18**

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల , తిరుపతి, ఇన్స్టిట్యూట్ అఫ్ అగ్రిబిజినెస్ మేనేజిమేంట్  వారి ఆధ్వరయములో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) **పసుపు మరియు కందులు** అంచనా ధరలు విడుదల చేచారు దీని ప్రకారం.

**కందులు ధరలు రాబోయే నెలల్లో మద్దతు ధర కంటే తక్కువగా ఉంటాయి**

మనదేశం 2016-17 సంవత్సరంలో 22.95 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాలును రికార్డు స్థాయిలో పండించింది. 2017-18 సంవత్సరంలో కూడా ఉత్పత్తి బాగా ఉందని అంచనా. దీనిని దృష్టిలో పెట్టుకొని తాండూర్ మార్కెట్లోని గత 12 సంవత్సరములు మోడల్ ధరలు తీసుకొని ఆర్థిక విశ్లేషణ తరువాత మార్కెట్ సర్వే ప్రకారం వచ్చిన అంచనా  ఫలితాలు ఆధారంగా ఖరిఫ్ పంట కోత సమయములో కందులు  ప్రస్తుతము ఉన్న పరిస్థితిని బట్టి కనీస మద్దతు ధర (రు.5450/క్వింటాలు) కంటే  తక్కువగా ఉండవచ్చునని అంచనా వేసారు. దీని ప్రకారం రైతులు తగు నిర్ణయము తీసుకోగలరు.

**పసుపు**

2017 సంవత్సరంలో భారతదేశము 20 లక్షల బస్తాలు పసుపు ఎగుమతి చేసింది, ఇంకా 15 లక్షలు నిల్వ ఉన్నట్టు అంచనా. 2018  సంవత్సరంలో 50 నుండి 55 లక్షలు  బస్తాలు ఉత్పత్తి వస్తుందని అంచనా. దీనిని దృష్టిలో పెట్టుకొని నిజామాభాద్ మార్కెట్లోని గత 15 సంవత్సరములు మోడల్ ధరలు తీసుకొని ఆర్థిక విశ్లేషణ తరువాత మార్కెట్ సర్వే ప్రకారం వచ్చిన అంచనా  ఫలితాలు ఆధారంగా ఖరిఫ్ పంట కోత సమయములో  పసుపు ప్రస్తుతము ఉన్న పరిస్థితిని బట్టి   జూన్ నెలలో ధరలు క్వింటాలుకు రూ.9000 నుండి రు.10000 వరకు ఉండవచ్చునని అంచనా వేసారు. దీని ప్రకారం రైతులు తగు నిర్ణయము తీసుకోగలరు.